# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 29 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 12 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


### పీవోకేను అప్పగించడంపై తప్ప
# వేరే చర్చల్లేవ్: భారత్
## కశ్మీర్ అంశంపై స్పష్టమైన వైఖరి



- మేము ఎవరి మధ్య వర్తిత్వాన్ని కోరుకోవడం లేదు
- ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు
- నేడు డీజీఎం స్థాయిలో పాకిస్తాన్ భారత్ చర్చలు

న్యూఢిల్లీ, మే 11 (ప్రభాత ఉదయం):

కశ్మీర్ విషయంలో తమకు స్పష్టమైన వైఖరి ఉందని భారత్ మరోసారి స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ తిరిగి రావడమనే ఒకే ఒక్క విషయం మిగిలి ఉందని తేల్చి చెప్పింది. ఈ మేరకు భారత ప్రభుత్వ వర్గాలు మీడియాకు సమాచారం ఇచ్చాయి. ఈ నెల 7న పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసిన తర్వాత పాక్ డీజీఎంవోకు సమాచారం ఇచ్చామని, చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పామని వెల్లడించాయి. అయితే, పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదని తెలిపాయి. ఇరుదేశాల మధ్య కాల్పులు తీవ్ర స్థాయికి చేరుకున్న తర్వాత మే 10న పాకిస్థాన్ నుంచి చర్చలకు ప్రతిపాదన వచ్చినట్లు పేర్కొన్నాయి.
భారత్ జరిపిన దాడుల్లో రహిమ్యార్‌ఖాన్ వైమానిక స్థావరం రన్‌వే నేలమట్టమైనట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగిలేదని స్పష్టం చేశాయి. " బహావల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేశాం. పాకిస్థాన్‌ను బలంగా, భారీగా, అత్యంత సుదూర ప్రాంతాల్లో దెబ్బతీశాం. అటువైపు నుంచి బుల్లెట్లతో దాడి చేస్తే.. మనం బాంబులతో సమాధానం ఇచ్చాం. బహావల్‌పూర్‌తోపాటు మురుద్కే, ముజఫర్‌బాద్ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేశాం. మే 10న పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్ని వర్షం కురిపించాం. మొత్తం 8 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశాం" అని ప్రభుత్వ వర్గాలు మీడియాకు వెల్లడించాయి..

**ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు**

"కశ్మీర్ విషయంలో భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పంగించడం మినహా మరో విషయం లేదు. అంతకుమించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడుతాం. మరో విషయంపై మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు" అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**పాక్‌కు దెబ్బకొట్టాం..**

ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ మూడు లక్ష్యాలను సాధించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సైనికంగా, రాజకీయంగా, మానసికంగా పాక్‌ను దెబ్బకొట్టినట్లు తెలిపాయి. ప్రతి రౌండ్‌లోనూ పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారిందని, భారత్ చేతిలో ఓటమి పాలైందని వెల్లడించింది. పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయగా.. ఇక పోరాడలేమని దాయాది దేశం తెలుసుకున్నట్లు పేర్కొన్నాయి.

**ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్': భారత సైన్యం** 2

### రేవంత్‌పై ఈటల కామెంట్స్‌కు
# జగ్గారెడ్డి కౌంటర్
## నడిరోడ్డులో ఈటల బట్టలు విప్పిస్తా
## నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలని హెచ్చరిక




హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గురించి కానీ మళ్ళీ ఇంకోసారి లూజ్ కామెంట్స్ చేస్తే నడిరోడ్డులో బట్టలు విప్పి గుంజీలు తీయిస్తానని ఈటల రాజేందర్‌కు టీపీసీసీ వర్కింగ్‌ప్రెసిడెంట్‌జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈటల రాజేందర్ ఇప్పటికైనా నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలని సూచించారు. లిమిట్స్ దాటి నువ్వు మాట్లాడావు. అందుకే నేను లిమిట్స్ దాటి సమాధానం ఇస్తున్నానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్‌పై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఒక్కరోజు కూడా ఈటల మాట్లాడలేదని అన్నారు. బీజేపీలో కోరుకున్న పదవులు రాకపోయేసరికి గంజాయి తాగిన వాడి లెక్క ఓ సైకో లాగా మారిపోయాడని ఎద్దేవా చేశారు. బూతులు మాట్లాడేవారికి బూతులతోనే సమాధానం చెబుతానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పదవి రాలేదని ఫ్రస్టేషన్‌లో ఈటల మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. నిన్ను చూసి జాలిపడి సీఎం రేవంత్ రెడ్డి వదిలేస్తున్నాడేమో కానీ, మేము అలా వదిలేయమని హెచ్చరించారు.

### ప్రపంచ ఉగ్రవాద దేశంగా
# పాక్‌ను గుర్తించాలి
## భారత్ పోరాటానికి బలిచిస్తాను ఆర్మీ మద్దతు
## పశ్చిమ సరిహద్దు నుంచి పాక్‌పై దాడికి సిద్ధం

2



### అబద్ధపు ప్రచారాలకు
# ఇది పరాకాష్ట
## హరీశ్‌రావు

హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం):

సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నా కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతో మభ్యపెడుతున్నదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టుపై నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి అవే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నదని తెలిపారు. 2018లో బీఆర్ఎస్ సీడబ్ల్యూసీకి డీపీఆర్ సమర్పించిందని, 2021లో 113.795 టీఎంసీల నీటి లభ్యతకు సీడబ్ల్యూసీ ఆమోదించిందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు 6.74 లక్షల ఎకరాల సాగునీరు, తాగునీరు, పరిశ్రమలకు ఖమ్మం, భద్రాద్రి ..మిగతా 2లో

# పుల్వామా దాడి మా పనే
## అంగీకరించిన పాక్ వాయుసేనాధికారి

న్యూఢిల్లీ, మే 11 (ప్రభాత ఉదయం):



పుల్వామా ఉగ్రదాడిలో తమ హస్తం ఉందని పాక్ వాయుసేనాధికారి మీడియా ఎదుటే స్వయంగా అంగీకరించారు. కశ్మీర్‌లోని పుల్వామాలో 40 మంది పారామిలిటరీ సిబ్బంది మరణానికి కారణమైన బాంబుదాడి వెనుక తమ హస్తం ఉందని పాక్ అంగీకరించింది. ఈ విషయాన్ని ఆ దేశ వాయుసేన ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబ్ అహ్మద్ ప్రెస్‌మీట్‌లో అంగీకరించారు. దీంతో ఉగ్రవాదంతో తమకు సంబంధం లేదని ఇస్లామాబాద్‌లోని నేతలు చెబుతున్నవి మొత్తం కాకమ్మ కబుర్లే అని తేలిపోయింది. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో డీజీఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదురి, నేవీ ప్రతినిధితో కలిసి ఔరంగజేబ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "పాక్‌కు చెందిన ..మిగతా 2లో

# ఎప్‌సెట్ ఫలితాలు విడుదల
## టాప్-10 ర్యాంకర్లను ప్రకటించిన అధికారులు



హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం):
తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలు రకే వచ్చాయి. మొదటి మూడు ర్యాంకు లూ ఏపీకి చెందిన విద్యార్థులకు దక్కాయి. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్రకు మొదటి ర్యాంకు, నంద్యాల జిల్లా కోనాపురం వాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్య కార్తీక్‌కు మూడో ర్యాంకు ..మిగతా 2లో



### స్వగ్రామంలో వీరజవాన్
# మురళీ నాయక్ అంత్యక్రియలు పూర్తి
## హాజరైన డిప్యూటీ సీఎం పవన్, లోకేశ్, అనిత, సవిత, సత్యకుమార్, అనగాని

హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం): సత్యసాయి జిల్లా కళ్లితండాలో వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. మురళీనాయక్ కుటుంబం వద్దకు మంత్రులు పవన్, లోకేశ్, సవిత, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఇతర ప్రముఖులంతా హాజరయ్యారు. వీరజవాన్ ..మిగతా 2లో

# ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్': భారత సైన్యం

న్యూఢిల్లీ, మే 11 (ప్రభాత ఉదయం):


ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని భారత సైన్యం వెల్లడించింది. తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5, పాక్‌లోని 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు తెలిపింది.

పాకిస్థాన్ వణికిపోయింది: రాజీవ్ ఘాయ్

"పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరైన రీతిలో జవాబు చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాం. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. ఆ దాడులతో పాకిస్థాన్ వణికిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడింది. అనంతరం తగిన మూల్యం చెల్లించుకుంది. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ఉగ్రస్థావరాలపై దాడిలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసీ-814 హైజాకర్లు, పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు హతమయ్యారు. వీరిలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు" అని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

**40 మంది పాక్ సైన్యం మృతి!**

"ఈ నెల 8, 9వ తేదీ రాత్రి భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ యత్నించింది. డ్రోన్లు, మానవరహిత విమానాలు మనవైపు దూసుకొచ్చాయి. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా



తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు నిర్వహించాం. గగనతలం నుంచి భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించాం. లక్ష్యాల సాధనలో భారత్‌వైపు ఎలాంటి నష్టం లేకుండా దాడులు చేశాం. భారత్‌వైపు వచ్చిన ప్రతి డ్రోన్‌ను నిర్వీర్యం చేశాం"

"లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశాం. డ్రోన్ల దాడుల సమయంలో పాకిస్థాన్ పౌరవిమానాలనూ ఆకాశంలోకి అనుమతించింది. పరిస్థితి గమనిస్తూ.. కచ్చితమైన లక్ష్యాలతో పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నాం" అని డీజీఎంవో స్థాయి అధికారులు పేర్కొన్నారు.

**పర్యవసానాలు రుచిచూపించాం**

"భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో సైన్యం పాక్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చాం. పాక్ దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పర్యవసానాలు ఎదురవుతాయో చూపించాం. సైన్యం, వాయుసేన చర్యలకు అనుబంధంగా అరేబియా సముద్రంలో నౌకాదళం సర్వసన్నద్ధంగా ఉంది. కశ్మీర్ నుంచి గుజరాత్ వరకు సరిహద్దు నగరాలపై డ్రోన్ దాడులకు యత్నించింది. గుంపులు గుంపులుగా డ్రోన్‌లతో దాడులకు యత్నించింది" అని త్రివిధ దళాల అధికారులు పేర్కొన్నారు.

**మళ్లీ దాడులు చేస్తే..**

"పాక్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాం. అయినా కొన్ని గంటల్లోనే మళ్లీ డ్రోన్ దాడులు కొనసాగించింది. ఇదే పరిస్థితి నేడు కొనసాగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయి. ఉల్లంఘనలపై దీటుగా స్పందించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు సైన్యాధ్యక్షుడు పూర్తి అధికారాలు ఇచ్చారు" అని డీజీఎంవో అధికారి స్పష్టం చేశారు.

## ప్రపంచ ఉగ్రవాద దేశంగా పాక్‌ను గుర్తించాలి

న్యూఢిల్లీ, మే 11 (ప్రభాత ఉదయం):

పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ సంచలన ప్రకటన చేసింది. భారత్ కు మద్దతు ప్రకటించింది. భారత్ పాకిస్తాన్ పై దాడి చేయాలని బి ఎల్ ఏ ఒక లేఖ జారీ చేసింది. పాకిస్తాన్ తో భారత్ చర్చల నేపథ్యంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన కీలకంగా మారింది. చర్చల అనంతరం పాకిస్తాన్ పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే అందుకు తాము మద్దతిస్తామని వెల్లడించింది. భారత్ కు సైనిక శక్తిగా నిలుస్తామని పశ్చిమ సరిహద్దు నుంచి పాక్ పై దాడి చేస్తామని స్పష్టం చేసింది. పాక్ ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలని బలూచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తుంది.

**ఏ దేశానికీ కీలుబొమ్మ కాదు**

బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక, రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీ అని స్పష్టం చేసింది. పాకిస్తాన్ శాంతి, కాల్పుల విరమణ ప్రకటనలను బీఎల్ఏ మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య అని తెలిపింది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని భారత్ కు విజ్ఞప్తి చేసింది. పాకిస్తాన్ను ఉగ్రవాద కర్మాగారంగా అభివర్ణించిన బి ఎల్ ఏ. పాకిస్తాన్ నిఘా సంస్థ ఐ ఎస్ ఐ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా ఉందని పేర్కొంది. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బీఎల్ఏ హెచ్చరించింది. పాకిస్తాన్ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికి బి ఎల్ ఏ సిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది.

## పీవోకేను అప్పగించడంపై తప్ప వేరే చర్చల్లేవ్: భారత్

మొదటి పేజీ తరువాయి...

ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేశాం. పాకిస్థాన్‌ను బలంగా, భారీగా, అత్యంత సుదూర ప్రాంతాల్లో దెబ్బతీశాం. అటువైపు నుంచి బుల్లెట్లతో దాడి చేస్తే.. మనం బాంబులతో సమాధానం ఇచ్చాం. బహవల్‌పూర్‌తోపాటు మురుద్కే, ముజఫర్‌బాద్ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేశాం. మే 10న పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్ని వర్షం కురిపించాం. మొత్తం 8 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశాం" అని ప్రభుత్వ వర్గాలు మీడియాకు వెల్లడించాయి.

**ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు**

"కశ్మీర్ విషయంలో భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయం లేదు. అంతకుమించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడుతాం. మరో విషయంపై మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు" అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**పాక్‌కు దెబ్బకొట్టాం..**

ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ మూడు లక్ష్యాలను సాధించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సైనికంగా, రాజకీయంగా, మానసికంగా పాక్‌ను దెబ్బకొట్టినట్లు తెలిపాయి. ప్రతి రౌండ్‌లోనూ పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారిందని, భారత్ చేతిలో ఓటమి పాలైందని వెల్లడించింది. పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయగా ఇక పోరాడలేమని దాయాది దేశం తెలుసుకున్నట్లు పేర్కొన్నాయి.

## అబద్ధపు ప్రచారాలకు ఇది పరాకాష్ట

మొదటి పేజీ తరువాయి...

కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు నీటిని ఇవ్వవచ్చని సీతారామ ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సైతం 2021లోనే నిర్ధారించినట్లు తెలిపారు. ఇంత స్పష్టంగా సెంట్రల్ వాటర్ కమిషన్, హైడ్రాలజీ అనుమతులు ఉన్న సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని, ప్రాజెక్టుకు అనుమతులు లేవని మాట్లాడడం ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు ప్రచారాలకు పరాకాష్ట అని ఆరోపించారు. నాడు సమైక్య పాలకుల నీటి దోపిడీని అడ్డుకోకుండా పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు పెదవులు మూసుకున్నారని.. నేడు తెలంగాణ నీటి హక్కులను కాంగ్రెస్ నాయకులు ఆంధ్రాకు తాకట్టు పెట్టి, రాష్ట్రాన్ని దోచుకుంటున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ 90శాతం సీతారామ పనులు పూర్తిచేస్తే, కాంగ్రెస్ కేసులతో ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి అవగాహన లేక అనుమతులు లేవు అని అబద్ధాలు మాట్లాడడం దుర్మార్గమని తెలిపారు. బీఆర్ఎస్ సాగునీటి విజయాలను కాంగ్రెస్ ఘనతగా చెప్పుకోవడం హాస్యాస్పదమని తెలిపారు. సాగునీటి రంగంలో తెలంగాణకు 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన అన్యాయం చేస్తే తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన విజయ బావుటా ఎగురవేసిందని పేర్కొన్నారు. కృష్ణానదిలో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను పూర్తిగా వినియోగించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని, ఆంధ్ర పాలకులు గోదావరిలో నీటి దోపిడీకి పాల్పడుతుంటే, అడ్డుకునే సత్తా కాంగ్రెస్‌కు లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఏడాదిన్నర పాలనలో కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయలేదని, ఇంకా బీఆర్ఎస్ సాధించిన సాగునీటి విజయాలను కాంగ్రెస్ నేతలు తమ ఘనతగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ నీటిని అప్పనంగా కిందకు వదులుతూ రాష్ట్ర ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారని పేర్కొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

## స్పిల్ వే పునాది కన్నా లోతుకు ప్లంజ్ పూల్

అమరావతి మే 11 (ప్రభాత ఉదయం):

శ్రీశైలం ప్రాజెక్టులో స్పిల్ వే వద్ద ఏర్పడిన ప్లంజ్ పూల్(పెద్ద గొయ్యి) ఏప్రాన్ కన్నా దిగువకు విస్తరించింది. ప్రాజెక్టు స్పిల్ వేకు సమాంతరంగా కొద్ది దూరంలో పునాది కన్నా దిగువన గొయ్యి పడింది. కోతను నివారించేందుకు ఏర్పాటు చేసిన స్టీలు సిలిండర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. జాతీయ డ్యాం భద్రతా అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కూడిన నిపుణుల బృందం ఇటీవల ప్రాజెక్టును సందర్శించి తక్షణం చేపట్టాల్సిన పనులపై సిఫారసులు చేసింది. శ్రీశైలం ప్రాజెక్టులో భద్రతా పనుల్లో జాప్యంపై అసంతృప్తి వ్యక్తంచేసింది. రెండు తెలుగు రాష్ట్రాలకూ కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు భద్రత పనులు జగన్ సర్కారు హయాం నుంచి ఆలస్యమవుతూ ఉన్నాయి. 2022లో ఒకసారి, 2024లో ఒకసారి జాతీయ డ్యాం భద్రత అథారిటీ ఈ ప్రాజెక్టును సందర్శించి, పలు సిఫారసులు చేసింది. వాటి ఆధారంగా చేపట్టాల్సిన పనుల్లో అడుగు ముందుకు పడటంలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్రం ఈ ప్రాజెక్టు పరిస్థితిపై జాతీయ డ్యాం భద్రతా అథారిటీకి ఫిర్యాదు చేయడం, అథారిటీ ఛైర్మన్‌ను రాష్ట్రానికి వచ్చి ప్రాజెక్టును సందర్శించాలని ఏపీ కోరడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీఎం చంద్రబాబు వద్ద త్వరలో జలవనరుల శాఖ అంశాలపై సమావేశం ఉంది. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు భద్రతా పనులపైనా చర్చించనున్నారు.

**నీటి ప్రవాహంతో కోత**

శ్రీశైలంలో ఏప్రాన్ 169 మీటర్ల వద్ద ఉంటే ప్లంజ్ పూల్ 122 మీటర్ల వరకు ఉంది. అంటే ఏప్రాన్ కన్నా లోతుకు దాని సమాంతరంగా ఈ గొయ్యి ఉంది. అది విస్తరిస్తూ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టులో అత్యంత లోతైన ఫౌండేషన్(పునాది) తొమ్మిదో బ్లాకులో 134 మీటర్ల వద్ద ఉంది. ప్రస్తుతం ప్లంజ్ పూల్ దాని కన్నా 12 మీటర్ల లోతులో ఉందని గుర్తించారు. ప్రస్తుతానికి ప్రమాదం లేదని డ్యాం భద్రతా నిపుణులు పేర్కొన్నా ప్లంజ్ పూల్ విస్తరించకుండా చర్యలు అవసరమని చెబుతున్నారు. స్పిల్ వే మీదుగా ఉధృతంగా వచ్చి పడే నీటి ప్రవాహం వల్ల తీవ్ర కోత ఏర్పడుతోంది. క్రమంగా గొయ్యి పెరుగుతోంది. 1984లో ప్రారంభ దశలోనే ఈ సమస్యను గుర్తించారు. స్పిల్ వే ఫౌండేషన్(పునాది)కు, ఏప్రాన్‌కు నష్టం జరగకుండా చూడాలని భావించారు. ఏప్రాన్ పక్కనే స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని అప్పట్లో నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 1.98 వ్యాసం, 18 మీటర్ల ఎత్తుతో 62 సిలిండర్లలో కాంక్రీటు నింపి 1985-87 మధ్య ఏర్పాటు చేశారు. ఆ సిలిండర్లలో 20 ధ్వంసమైనా వాటిని మార్చలేదు. ధ్వంసమైన సిలిండర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్లంజ్ పూల్, స్పిల్ వే ఫౌండేషన్ దాకా విస్తరించకుండా ఉంటుందని తాజాగా నిపుణులు పేర్కొన్నారు. 12 సిలిండర్లు పూర్తిగా, మరో 8 సిలిండర్లు పాక్షికంగా శిథిలమయ్యాయి. ఏప్రాన్‌లోకి రహదారి నిర్మించాల్సి ఉంది. స్పిల్ వే దిగువన ఎడమ, కుడి కొండ గట్లు జారి పోతున్నాయి. ఈ కొండల వాలుకు క్రీటింగు చేయాల్సి ఉంది. డ్రిప్ కింద రూ.200 కోట్ల అంచనాతో తొలి విడత పనులు చేపట్టేందుకు ప్రతిపాదించినా ముందడుగు పడటం లేదు. డ్రిప్ పథకాన్ని వినియోగించుకోవాలా, లేదా అన్న విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ఎటూ



తేల్చడం లేదు. 2024లో రూ.14.70 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి రూ.2 కోట్లే విడుదల చేశారు. ప్రస్తుతం కొన్ని పనులు జరుగుతున్నాయి. కీలక పనులకు నిధులు అవసరం.

# పాక్ దాడిచేస్తే.. వినాశనం తప్పదు

## అమెరికా ఉపాధ్యక్షులు జేడీ వాన్స్‌తో మోదీ

న్యూఢిల్లీ మే 11 (ప్రభాత ఉదయం):

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ వీటికి ముగింపు పలికేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామంటూ అమెరికా ముందుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల సంప్రదింపులు జరిపారనే వార్తలు వచ్చాయి. ఆ క్రమంలో పాకిస్థాన్ ఒకవేళ దాడి చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది. ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చితే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీస్తుందని ప్రధాని మోదీ తో జేడీ వాన్స్ పేర్కొన్నట్లు తెలిసింది. దీనికి మోదీ బదులిస్తూ పాకిస్థాన్ ఎటువంటి దాడులు చేయకుంటే తాము కూడా సంయమనం పాటిస్తామని చెప్పినట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఏదైనా చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా



మీడియా కథనం వెల్లడించింది. అయితే, అదే రోజు రాత్రి భారత్‌లోని 26 ప్రదేశాలపై పాకిస్థాన్ దాడులు చేయగా వాటన్నింటినీ భారత బలగాలు సమర్థంగా తిప్పికొట్టాయి. అనంతరం పాక్ వైమానిక కేంద్రాలపైనా భారత్ విరుచుకుపడింది. దీంతో కాల్పుల విరమణకు సిద్ధమంటూ పాక్ సైన్యం కోరడంతో తాత్కాలిక విరమణకు భారత్ అంగీకరించింది. తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనే పాక్ మళ్లీ దాడులకు తెగబడటం.. అనంతర పరిణామాలపై త్రివిధ దళాలతో ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ స్థాయిలో మే 12న చర్చలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి కీలక స్పందన వచ్చింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయంపై మాట్లాడేది లేదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

వచ్చాయి. హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్‌కు నాలుగో ర్యాంకు లభించింది. మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ (మాదాపూర్)కు ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (మాదాపూర్) ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి (మాదాపూర్) ఏడో ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు ఎనిమిదో ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (హైదరాబాద్)కు తొమ్మిదో ర్యాంకు, కొమ్మ కార్తీక్ (మేడ్చల్)కు పదో ర్యాంకు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డికి మొదటి ర్యాంకు వచ్చింది. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య (కరీంనగర్)కు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు మూడో ర్యాంకు లభించాయి. సాయినాథ్ (కొత్తకోట, వనపర్తి)కు నాలుగో ర్యాంకు, బ్రాహ్మణి (మాదాపూర్)కి ఐదో ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు ఆరో ర్యాంకు, అఖిరానందన్‌రెడ్డి (నిజాంపేట)కు ఏడో ర్యాంకు, భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్)కి ఎనిమిదో ర్యాంకు, శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు తొమ్మిదో ర్యాంకు, అద్దుల శశికరణ్‌రెడ్డి (బాలాపూర్)కి పదో ర్యాంకు వచ్చాయి.

## పుల్వామా దాడి మా పనే

మొదటి పేజీ తరువాయి...

గగనతలం, భూభాగం, జల సరిహద్దులకు లేదా ప్రజలకు ముప్పుగా పరిణమిస్తే.. వాటిని ఎదుర్కొనేందుకు మేం రాజీ పడబోం. దానిని పట్టించుకోకుండా ఉండలేం.. మా దేశానికి కట్టుబడి ఉంటాం. మా దేశ ప్రజల కీర్తి మొత్తం దళాల్లోనే ఇమిడి ఉండటంతో.. మేము ఎప్పుడూ దానిని నిలబెట్టుకుంటాం. పుల్వామాలో మా అద్భుతమైన ఎత్తుగడలను చూపించాం. మా కార్యదక్షత.. వ్యూహాత్మక చతురతను ఇప్పటికే ప్రదర్శించాం" అని వ్యాఖ్యానించారు. ఔరంగజేబ్ అహ్మద్ వ్యాఖ్యలతో పాక్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందన్న విషయం మరోసారి స్పష్టమైంది. నాడు పుల్వామా దాడితో తమకు సంబంధం లేదని పాకిస్థాన్ ఎంత బుకాయించినా .. తాజాగా వాయుసేనాధికారి వ్యాఖ్యలతో వాస్తవం బయటకు వచ్చింది. తాజాగా పహల్గాం దాడిపై కూడా ఇలానే స్పందిస్తోంది.

# స్వగ్రామంలో వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు పూర్తి

మొదటి పేజీ తరువాయి...

మురళీనాయక్‌కు నివాళులర్పించారు. మురళీనాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు. మురళీనాయక్ తండాగా మారుస్తాం: మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మురళీనాయక్ పార్థివదేహానికి నివాళులర్పించడానికి వచ్చిన లోకేశ్ కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అదే విధంగా జిల్లాలో మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించినట్లు లోకేశ్ అన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు కల్లితండాను మురళీనాయక్ తండాగా మారుస్తామని లోకేశ్ పేర్కొన్నారు. చిన్న వయసులో మురళీనాయక్ మృతి బాధాకరమని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటాం: మురళీనాయక్ కుటుంబానికి ఐదెకరాల పొలంతో పాటు మరో 300 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. మురళీనాయక్ పార్థివదేహానికి నివాళులర్పించడానికి కల్లితండాకు వచ్చిన పవన్ మురళీనాయక్ కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. మురళీ కుటుంబానికి ఎలాంటి సాయం కావాలన్నా తమ మూడు పార్టీలు సిద్ధంగా ఉంటాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. మురళీనాయక్ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని పవన్ ఆకాంక్షించారు.

అడుగడుగునా నీరాజనాలు: అంతకుముందు అడుగడుగునా నీరాజనాలతో యువ జవాన్ మురళీనాయక్ భౌతికకాయం స్వగ్రామానికి చేరుకుంది. ప్రతిగ్రామం, ప్రతి కూడలి వద్దకు వేల సంఖ్యలో ప్రజలు చేరుకుని సైనికుడికి పూల జల్లులతో వీడ్కోలు పలికారు. మంత్రి సవిత పర్యవేక్షణలో ప్రజలు భారీ కాన్వాయ్‌గా ఏర్పడి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తూ భౌతికకాయాన్ని తరలించడంతో, బెంగళూరు నుంచి కల్లితండాకు 90 నిమిషాల ప్రయాణం 8 గంటలు పట్టింది. పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రెండు ఎకరాల్లో భూమిని చదును చేసి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, సత్య కుమార్ యాదవ్, అనిత, సవిత, అనగాని సత్యప్రసాద్, తదితరులు మురళీనాయక్ భౌతికకాయానికి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకూ గ్రామంలోనే ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం - వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలు కలసి నూతన సంయుక్త వ్యవసాయ విద్యా కోర్సులు

**ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, అస్ట్రేలియా లోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయాలలో చదువుకునే విదంగా వ్యవసాయ కోర్సులు**

**ఎపిసెట్ ర్యాంకర్లకు అభినందనలు**

**ఐసీఏఆర్ అనుమతి లేని వ్యవసాయ కళాశాలల్లో చేరవద్దు:**

**ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**



ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

బుద్వేల్, మే 11(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రెగ్యులర్‌గా ఉన్న బీఎస్సీ (అగ్రికల్చర్), కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సులకు అదనంగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆస్ట్రేలియా లోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం తో కలసి నాలుగు సంవత్సరాల బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సులు ప్రారంభించనుంది. విద్యార్థులు నాలుగు సం వత్సరాల కోర్సు వ్యవధిలో మూడు సంవత్సరాలు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో, ఒక సంవత్సరం వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం లోను విద్యనభ్యసిస్తారు. తద్వారా రెండు విశ్వవిద్యాలయాలలోను విద్యను అభ్యసించే అవకాశం విద్యార్థులకు కలుగుతుంది. అదే విదంగా విద్యార్థులు ఎంఎస్సీ కూడా చదవాలని బావిస్తే మరో ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో చదవ వలసి ఉంటుంది. తద్వారా బీఎస్సీ డిగ్రీ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీ నుంచి, ఎంఎస్సీ డిగ్రీ వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం ద్వారా పొందే అవకాశం ఉంటుందన్నారు. ఒక వేళ ఎవరైన విద్యార్థులు పీజీ తర్వాత కూడా వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయ లో పీహెచ్ డీ కూడ చేయదలుచుకుంటే ఎటువంటి రుసుములు లేకుండ స్కాలర్ షిప్ సహాయంతో పీహెచ్ డీ పూర్తి చేయవచ్చన్నారు. ఈ అంశాలపై రెండు విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరే ప్రక్రియ తుది దశలో ఉందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం అం దించే అన్ని వ్యవసాయ కోర్సులకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) గుర్తిం పు ఉందని అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ మేరకు ఐసీఏఆర్, వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయాల మధ్య గత సంవత్సరం ఒక అవగాహన ఒప్పందం కూడా కుదిరిందని జానయ్య గుర్తు చేశారు. ఈ ప్రత్యేక కోర్సుల ప్రవేశాల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జానయ్య తెలిపారు.

**ఎపిసెట్ ర్యాంకర్లకు అభినందనలు తెలిపిన జానయ్య :**

ఆదివారం విడుదల చేసిన ఎపిసెట్ -2025 ఫలితాలలో పాస్ అయి ర్యాంకులు సాదించిన విద్యార్థులకు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అభినందనలు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రెగ్యులర్, ప్రత్యేక కోటా సీట్లను పెంచడమే కాకుండ ఫీజులు కూడా తగ్గించామని అన్నారు. కొత్త కళాశాలలు కూడా రానున్నాయన్నారు. ఈ కోర్సుల్లో ప్రవేశాల కోసం, కోటా ఎన్ ఆర్ ఐ ప్రవేశాల కోసం ఈ వారంలోనే నోటిఫికేషన్ రానుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు జాగ్రత్తలు :**

రాష్ట్రంలో ఐసీఏఆర్ గుర్తింపు, అనుమతి లేని చాలా ప్రయివేటు సంస్థలు బీఎస్సీ కోర్సులలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్లు ఇస్తున్నాయని, వాటి పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ వర్శిటీ వైస్ చాన్సరల్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సూచిం చారు. తెలంగాణ రాష్ట్రంలో బీఎస్సీ అగ్రికల్చర్ విద్యా కోర్సు అందించేందుకు ఐసీఏఆర్ గుర్తింపు, అనుమతి ఒక్క ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికే ఉందన్నారు. ఈ విషయం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండలన్నారు.



తేజస్విని కాలనీ లో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ ఆలయం లో స్వామీ వారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## లక్ష్మీ నర్సింహ్మా స్వామీని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం) : అత్తాపూర్ డివిజన్ తేజస్వీనీ కాలనీలో గల శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామీ దేవాలయంలో ఆదివారం జరిగిన స్వామీ వారి కళ్యాణ మహెూత్సవంలో రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. స్వామీ వారి ని దర్శనం చేసుకున్నారు. ఈ సం దర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తో పాటు స్వామీ వారి ని దర్శిం చుకున్న నాయకులు ఆర్. గణేశ్ గుప్తా, వెంకటేశ్ గౌడ్, దర్శన్ గౌడ్ లను సన్మానించారు. ప్రజలం దరిపై శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామీ ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్వామీ వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

## గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం): రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం మరణించాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... ఈ నెల 9వ తేదీన ఉదయం 7 గంటలకు మైలార్ దేవుపల్లి టీఆర్జీ ఆసుపత్రి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని చాంద్రాయణగుట్ట నుంచి దుర్గానగర్ వైపు వస్తున్న టీజీ 12 టీ 2204 నెంబర్ అశోక్ లేలాండ్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 35 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తికి తలకు తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం అతన్ని ఉస్మానియా అసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతు ఆ వ్యక్తి ఆదివారం మరణించాడు. ఆతనికి సంబందించిన వారెవరైన ఉంటే మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్ఐ సత్యకుమార్ తెలి పారు.

**జీఎం ఫుడ్ కంపెనీ వెనుకాల కుళ్లిన స్థితిలో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం**

కాటేదాన్ టీజీ ఐఐసీ స్థలంలో ఉన్న జీఎం ఫుడ్ కంపెనీ వెనుకాల ఈ నెల 6వ తేదీన కుళ్ళిన స్థితిలో ఉన్న ఓ వ్యక్తి మృతదేహాన్ని మైలారేవపల్లి పోలీసులు స్వాధీనం చేసుకుని ఉ స్మానియా మార్చ్యురికి తరలించారు. అతని వివరాలు తెలియరాలేదు. అనాధల ఉన్నాడు. అతనికి సంబం దించిన వారెవరైన ఉంటే మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్ఐ సత్యకుమార్ తెలిపారు.



రామారావు ను సన్మానిస్తున్న అత్తాపూర్ కుమ్మర సంఘం నాయకులు

## శ్రమశక్తి అవార్డు గ్రహిత రామారావుకు సన్మాణం

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ తరపున శ్రమ శక్తి అవార్డును అందజేసిన రామారావు ను ఆదివారం అత్తాపూర్ కు చెందిన కుమ్మరి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రమశక్తి అవార్డు గ్రహిత రామారావు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించిన ప్రభుత్వం. కార్మిక శాఖలు తనకు అవార్డు ఇవ్వడం సం తోషంగా ఉందన్నారు. కార్మికుల సమస్యలను నిరంతరం పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు నేదునూరి కనకయ్య, కొల్లురు అనిల్. కాకులారం శంకర్, యాదయ్య, శ్రీరాములు మహేశ్, శ్రీకాంత్, అప్పారెడ్డి ముఖేశ్, క్రిష్ణ, రామక్రిష్ణ, అనిల్, సజ్జన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న ఎస్ఎస్కే సమాజ్ ఎన్నికలు

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఎస్ సమాజ్ కు 2025-28 సం వత్సరానికి గాను ఈ నెల 25న ఉదయం 10 గంటలకు రాఘవేంద్రకాలనీ లోని సమాజ్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ముఖ్య ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వహిసు స్తన్న కె. చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులు, ఉ పాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సంయ ఎక్త కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు ఉ ంటాయన్నారు. ఎన్నికల సహాయ అధికారులుగా డాక్టర్ అశ్వినీ కుమార్ మెంగ్జి, రాజ్కుమార్ జ్యోతి లు వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నికలలో పోటీ చేయదలచిన వారు రాఘవేంద్ర కాలనీ లోని సమాజ్ కార్యాలయంలోకి వెళ్లి తమ నామినేషన్ పత్రాలను అందజేయాల్సి ఉంటుందన్నారు.



## ట్రంప్ ప్రకటనను... తప్పు పట్టిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మే 11 (ప్రభాత ఉదయం):** భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన కాల్పుల ఒప్పందంపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. పీవోకేను పాకిస్థాన్ ఖాళీ చేయాలని కోరుతూ 1994లో లోక్‌సభ, రాజ్యసభలో ఏకగ్రీవంగా ఆమోదించబడిన తీర్మానం గురించి వారు పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనను ఆ పార్టీ తప్పుబట్టింది. మన దేశ సమస్య అయిన కశ్మీర్‌ను అంతర్జాతీయ సమస్యగా చేయడాన్ని వ్యతిరేకించింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం మొదలైన విషయాలు చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానిని కోరారు. భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి, భారత ప్రజల సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి ఇది ఒక అవకాశంగా మారుతుందని రాహుల్ అన్నారు. కాల్పుల విరమణ నిర్ణయం తీసుకోవడానికి భారత్‌కు పాక్ నుంచి ఏమి ప్రయోజనం వచ్చిందని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ఖర్గే కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రత్యేక సమావేశంలో తమకు తెలియజేయాలని కోరారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ పీవోకే ఎప్పటికీ భారత్ భూభాగమే అని, దానిని మనం వెనక్కి తీసుకోవాలని అన్నారు. 1994 ఫిబ్రవరి 22న దేశంలో జరిగిన ఉగ్రదాడుల అనంతరం దేశంలో జమ్మూ కశ్మీర్ అంతర్భాగంగా ఉంటుందని లోక్‌సభ, రాజ్యసభ తీర్మానాన్ని ఆమోదించాయని సచిన్ గుర్తు చేశారు. అందులో జమ్మూ కశ్మీర్ ప్రాంతంలో పాక్ అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాలను తప్పనిసరిగా వదిలి పెట్టాలని డిమాండ్ చేశామన్నారు. ఈ తీర్మానాన్ని పునరుద్ఘాటించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

## తెలంగాణ ఎపిసెట్-2025లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాదించిన అర్జా శామ్యూల్ సాత్విక్

**హైదర్ గూడ నలందా నగర్‌లో హర్షాతిరేకాలు**



అర్జా శామ్యూల్ సాత్విక్

బుద్వేల్, మే 11(ప్రభాత ఉదయం): తెలంగాణ ఎపిసెట్ ఫలితాలలో రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ నలందనగర్ కు చెందిన అర్జా శామ్యూల్ సాత్విక్ 9వ ర్యాంకు సాదించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. అర్జా శామ్యూల్ సాత్విక్ మాదాపూర్ లోని నారాయణ ఇనిస్టిట్యూట్ లో ఇం టర్ బైపీసీ చదివాడు. సాత్విక్ తండ్రి అర్జా సురేశ్ జేపీఎంసీ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తుండగా, తల్లి అర్జా పావని రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఆర్జా శామ్యూల్ సాత్విక్ కు టీఎస్ ఎపిసెట్ రాష్ట్ర స్థాయి లో 9వ ర్యాంకు రావడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్జా శామ్యూల్ సాత్విక్ మాట్లాడుతూ, తనకు రాష్ట్ర స్థాయి ర్యాంకు రావడానికి దేవుని సహాయం. తల్లిదండ్రుల ప్రోత్సహం, నారాయణ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ అనిల్, డీన్ సాయిలక్ష్మీల సహకారం ఎంతగానో ఉందన్నారు. ఎంబీబీఎస్ చేసి మంచి డాక్టర్ కావాలన్నదే తన ఆశయం అన్నారు.



ఆర్ సాయి కుమార్ రమావత్ పవన్ కల్యాణ్

## టీఎస్ ఎపిసెట్‌లో రాజేంద్రనగర్ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ విద్యార్థుల ప్రతిభ

బుద్వేల్, మే 11(ప్రభాత ఉదయం) తెలంగాణ ఎపిసెట్-2025 లో రాజేంద్రనగర్ లో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఐఐటీ స్టడీ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ర్యాం కులను సాదించిన విద్యార్థులను ఐఐటీ స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ జి.విజయరామిరెడ్డి అభినందిం చారు.

**బైపీసీ విభాగంలో..**

బైపీసీ విభాగంలో ఆర్ సాయికుమార్ 2901 ర్యాంకు సాదించారు. ఎ. విక్రమ్ 3256వ ర్యాంకు, డి. అభిషేక్ 3321 ర్యాంకు, ఎల్ గణేశ్ కు 3992 ర్యాంకు, బి.దిలీప్ కు 4870 ర్యాంకు, ఆర్ శ్రీవర్ధన్ 6775, జే అజయ్ కు 7532, ఎస్ చందు కు 7732, , వి శివ కు 8237, వి. నరేష్ కు 9760, సీహెచ్ మహేందర్ కు 9808 ర్యాంకు వచ్చింది.

**ఎంపీసీ విభాగంలో.**

ఎంపీసీ చదువుతున్న ఆర్ పవన్ కళ్యాణ్ కు 4347 ర్యాంకు, బి.నితిన్ కు 8368 ర్యాంకు, వి.విశాల్ కు 8735 ర్యాంకు. బి.రాకేశ్ కు 11446, ఎ.స్వామీ కి 13855 ర్యాంకు వచ్చింది.



రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో మాతృ మూర్తులు

## ప్రపంచానికి మేధావులను అందించేది అమ్మే

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లో ఆదివారం మదర్స్ డే వేడుకలను ఘనం గా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని మన్నా చర్చిలో ఆదివారపు ఆరాధనలు ముగిశాక మహిళలందరు ఒకే దగ్గర సమావేశమై మదర్స్ డే సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సిస్టర్ సీహెచ్ ప్రభావతి, సిస్టర్ ఎన్. సుజాత, సిస్టర్ డి.అమృ త, సిస్టర్ ఎ.మాధవి లు మాట్లాడుతూ, ప్రపంచానికి మేదావులను, శాస్త్రవేత్తలను, డాక్టర్లను అం దిస్తున్నది అమ్మే అని గుర్తు చేశారు. బిడ్డల భవిష్యత్తుకై నిత్యం శ్రమిస్తు వాళ్ల ఆనందంలో తన శ్రమను మరిచిపోతు తన సంతోషాన్ని బిడ్డలకు పంచుతు అమ్మలు ఆనంద పడతారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాతృమూర్తులు ఎ.ఝాన్సీ, కె. శోభ, సీహెచ్ ఉమ, కళ. ఎం.మాధవి, రాణి, కె. వాణి, వి.విజయలక్ష్మి, వి.చంద్రకళ, ఎం.సరళ, పి.అరుణ, పి.విజయ. పి.అనిత, ఇ. సుస్మిత , ఎం. మిస్మిత, బి. ప్రవళిక, రాణి, విజయ, సునీత, కళాయి రాజు, పాల్గొన్నారు.

## కాటేదాన్ భావనరుషి కాలనీలో మదర్స్ డే

బుద్వేల్, మే 11(ప్రభాత ఉదయం): నవ యువ యువజన సంఘం ఆధ్వర్యంలో కాటేదాన్ భావన రుషీ కాలనీలో ఆదివారం ప్రపం చ తల్లుల దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లులకు పాదపూజలు నిర్వహించారు. విద్యార్థినీలు తమ తల్లులకు మదర్స్ దే శుభాకాంక్షలు తెలిపారు. సేవా భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రదాదేవీ ని సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జయ ప్రదాదేవీ మాట్లాడుతూ, తల్లి ప్రేమకు ప్రత్యామ్నాయం లేదన్నారు. తల్లి సేవలు, త్యాగాలు మన జీవితాలలో వెలకట్టలేని వన్నారు. తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎర్వ సత్యనారాయణ మాట్లాడుతూ. తల్లి సేవ పుణ్యానిస్తుందన్నారు. కార్యక్రమంలో నవ యువ య వజన సంఘం అధ్యక్షుడు ఎర్వ కుమారస్వామీ. సభ్యులు జి.శ్రీనివాస్, కొంపల్లి జగదీశ్, శ్రీనివాస్, కాశీగారి యాదగిరి. ఎ.నరేశ్, అడికె శ్రావణి. అంకం భార్గవి. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



తల్లి పాదాలు కడుగుతున్న కుమార్తె



# మౌనం వీడిన అమితాబ్

## సిందూరం ఎక్కడని ప్రపంచం అడుగుతుందంటూ పోస్ట్

సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే అమితాబ్ బచ్చన్ ఎక్స్‌లో తన ప్రతి పోస్ట్‌కి వేసే నెంబర్‌ని కంటిన్యూ చేస్తూ ట్వీట్ చేస్తున్నారు. అయితే 20 రోజులుగా అమితాబ్ అలా చేయడంతో ఏమైందో అని అటు అభిమానులు, ఇటు ఫాలోవర్స్ టెన్షన్ పడ్డారు. ఇన్ని రోజుల తర్వాత అమితాబ్ మౌనం వీడి.. విషాదకరమైన పహల్గామ్ దాడిని ఎప్పటికీ మరచిపోలేము అంటూ కామెంట్ చేశారు. పహల్గామ్‌లో సెలవుల కోసం వెళ్లిన అమాయక జంటపై ఉగ్రవాదులు టూరిస్ట్ గైడ్‌లమని నటిస్తూ దాడి చేశారు.. ఆ వ్యక్తి హిందువు అని తెలియగాని.. అతన్ని కాల్చడానికి సిద్ధమయ్యాడు.. ఆ వ్యక్తి భార్య ముష్కరుడి పాదాలపై పడి చంపవద్దని ప్రాధేయపడిన కూడా కాస్త కనికరం కూడా చూపలేదు. కళ్ల ముందు భార్యని విధవరాలిని చేశాడు. భార్య తనను కూడా చంపమని వేడుకున్నా.. నేను నిన్ను చంపను.. నువ్వు వెళ్లి మోడీకి చెప్పు..!!" అని అన్నాడు. ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళల విషయంలో తాను అనుభవించిన ఆవేదన గురించి అమితాబ్ తన పోస్ట్‌లో ఆవేదనతో రాసుకొచ్చారు. వితంతువు మానసిక స్థితి, దుఃఖం చూసి నేను తీవ్రంగా బాధపడుతున్నాను . నాకు నా తండ్రి రాసిన కవితలోని ఒక వ్యాఖ్యం గుర్తుకు వచ్చింది. కుమార్తెలాంటి ఆమె మానసిక స్థితి చూస్తే..ఆమె వద్ద చితాభస్మం ఉన్నా సిందూరం ఎక్కడని ప్రపంచం అడుగుతుంది అని నాన్న రాసిన పద్యంలోని లైన్ గుర్తొచ్చింది. అందుకే సిందూరం ఇస్తున్నా అంటూ తాజాగా ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. జైహింద్.. భారత సైన్యమా.. నువ్వు ఎప్పటికీ వెనకడుగు వేయవు.. ప్రయాణం ఎన్నడు ఆగదు అని రాసుకొచ్చారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిలో 26 మందిని దారుణంగా చంపేశారు. దీనికి ప్రతిస్పందనగా భారతదేశం మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. ఈ దాడిలో 100కి పైగా ఉగ్రవాదులు మరణించారు. పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం దాడి చేసింది.

# మృణాల్ ఠాకూర్‌తో పెళ్లి వార్తలు

## స్పందించిన సుమంత్

నటుడు సుమంత్ , నటి మృణాల్ ఠాకూర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారంటూ ఇటీవల జోరుగా ప్రచారం జరిగింది. వీరిద్దరూ కలిసి దిగిన ఓ ఫొటో కూడా నెట్టింట వైరల్‌గా మారింది. వీటిపై తాజాగా సుమంత్ స్పష్టతనిచ్చారు. తన తదుపరి చిత్రం 'అనగనగా' ప్రమోషన్స్‌లో భాగంగా పెళ్లి వార్తలపై స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు. సోషల్‌మీడియాను తాను పెద్దగా ఉపయోగించనని.. అందుకే ఈ వార్తలు తన దృష్టికి రాలేదని సుమంత్ తెలిపారు. నెట్టింట వైరల్‌గా మారిన ఫొటో తాము 'సీతారామం' ప్రమోషన్స్ సమయంలో తీసుకున్నామని వివరించారు. మరో ఇంటర్వ్యూలో ఆయన పెళ్లిపై మాట్లాడుతూ.. వైవాహిక బంధంలోకి మరోసారి అడుగుపెట్టే ఉద్దేశం లేదన్నారు. సుమంత్‌కు గతంలోనే వివాహం జరిగిన విషయం తెలిసిందే. నటి కీర్తి రెడ్డిని పెళ్లి చేసుకున్నారు. కొంతకాలానికే వీరిద్దరూ విడిపోయారు. సుమంత్ హీరోగా నటించిన తాజా చిత్రమే 'అనగనగా'. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా ఇది విడుదల కానుంది. కాజల్ చౌదరి హీరోయిన్. సన్నీ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సుమంత్ ఉపాధ్యాయుడిగా నటించారు. నేటి విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపడంతోపాటు చిన్నారులకు ఏ విధంగా పాఠాలు బోధిస్తే త్వరగా అర్థమవుతుందో చెప్పే ప్రయత్నం చేసినట్టు కొన్ని రోజుల



క్రితం విడుదలైన టీజర్ చూస్తే అర్థమవుతోంది. మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి పెంచకూడదని.. కాన్సెప్ట్ నేర్చుకుంటే చాలు మార్కులు వాటంతటవే వస్తాయనేది ఆ ఉపాధ్యాయుడి నమ్మకం. మరి, ఆయన ప్రయత్నం ఫలించిందా? వీరి కుమారుడు ఎన్ని మార్కులు సంపాదించాడు? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.





## నా జీవితంలో అతిపెద్ద

# వరం నువ్వే

### బాలయ్య బ్యూటీ ఎమోషనల్ పోస్ట్

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు 'మిర్చిలాంటి కుర్రోడు' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది. నందమూరి బాలకృష్ణ 'అఖండ' చిత్రంతో హిట్ సాధించి ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక ఇటీవల ప్రగ్యా మరోసారి బాలయ్య సరసన 'డాకు మహారాజ్' మూవీలో నటించింది. ఈ సినిమా కూడా బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించడంతో అమ్మడు రేంజ్ మారిపోయింది. దీంతో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం ప్రగ్యా 'అఖండ-2' సినిమాలో నటిస్తున్నట్లు సమాచారం. ఓ వైపు తెలుగు, హిందీ చిత్రాల్లో నటిస్తూనే ప్రగ్యా సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. తన అందచందాలతో కుర్రకారుకు ట్రీట్ ఇస్తుంది. ఇదిలా ఉంటే.. నేడు మదర్స్ డే కావడంతో ప్రగ్యా తన తల్లితో కలిసి తీసుకున్న ఫొటోలను షేర్ చేస్తూ ఎమోషనల్ అయింది. "నా జీవితంలోని గొప్ప ప్రేమకు మాతృదినోత్సవ శుభాకాంక్షలు. ప్రతిరోజూ నీ నవ్వుతున్న ముఖంతో మేల్కొనడం నా జీవితంలో అతిపెద్ద వరం. ఇంతకు ముందు ఎప్పుడూ నీతో కలిసి జీవించలేదు. కానీ ఇప్పుడు నేను జీవించాను కాబట్టి అర్థమవుతోంది. ఇన్ని సంవత్సరాలు నువ్వు లేకుండా నేను ఎలా గడిపానో నాకు తెలియదు. నువ్వే అంటే నాకు చాలా ఇష్టం. నా అతిపెద్ద చీర్ లీడర్‌గా ఉన్నప్పటికీ కొన్ని సమయాల్లో కఠినంగా మారి నన్ను హెచ్చరించావు. నా గొప్ప ప్రేరణగా, నా ఆనందంగా, నా నిజంగా, నా స్థిరత్వంగా ఉన్నందుకు ధన్యవాదాలు. మీకు చాలా కృతజ్ఞతలు! నిన్ను ప్రేమిస్తున్నాను" అని రాసుకొచ్చింది. ఇక అది చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లు పెడుతున్నారు.

# స్టేజ్ పైనే స్పృహ తప్పి పడిపోయిన హీరో విశాల్

## ఆందోళనలో అభిమానులు



హీరో విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. తమిళనాడులోని విల్లుపురంలో ఆదివారం నిర్వహించిన ట్రాన్స్‌జెండర్ అందాల పోటీలకు ఆయన చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. స్టేజ్ మీదకు వచ్చిన విశాల్.. సడన్ గా సొమ్మసిల్లి పడిపోయారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఆయనకు ఏమైందో అని అభిమానులు కలవరపడ్డారు. విశాల్ స్పృహతప్పి పడిపోయిన వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేసినట్లు తెలుస్తోంది. ఆహారం తీసుకోకపోవడం వల్లనే నటుడు అకస్మాత్తుగా కళ్ళు తిరిగి పడిపోయినట్లుగా తమిళ మీడియా పేర్కొంది. అర గంట విశ్రాంతి తీసుకున్న అనంతరం విశాల్ తిరిగి ఆ కార్యక్రమానికి హాజరయ్యారని చెబుతున్నారు. ప్రస్తుతం విశాల్ పూర్తిగా క్షేమంగా ఉన్నాడని తెలుస్తోంది.జనవరిలో 'మద గజ రాజా' సినిమా ప్రమోషన్స్‌లో విశాల్ చాలా నీరసంగా కనిపించిన సంగతి తెలిసిందే. స్టేజ్ పై వణుకుతూ కనిపించడంతో, అతని ఆరోగ్యంపై పలు ఊహాగానాలు వచ్చాయి. అయితే విశాల్ టీమ్ ఆ వార్తలను కొట్టిపారేసింది. తీవ్ర స్థాయిలో జ్వరం రావడంతో అలా కనిపించారని క్లారిటీ ఇచ్చారు. మళ్ళీ ఇప్పుడు వేదికపై స్పృహతప్పి పడిపోయిన ఘటన ఫ్యాన్స్ ను మరింత ఆందోళనకు గురిచేసింది. కాకపోతే ఇప్పుడు బాగానే ఉన్నాడని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# హిట్ 3 సక్సెస్ పార్టీ

## ఒకేచోట కలిసిన టాలీవుడ్ యువ దర్శకులు



టాలీవుడ్ యువ దర్శకులంతా ఒకేచోట కలిశారు. నాని హిట్ 3 సినిమా విజయం కావడంతో దర్శకుడు శైలేష్ కొలను గ్రాండ్ సక్సెస్ పార్టీ ఏర్పాటు చేశాడు. ఈ పార్టీకి తండేల్ దర్శకుడు చందు మొండేటితో పాటు అంటే సుందరానికి దర్శకుడు వివేక్ ఆత్రేయా, శ్యామ్ సింగరాయ్ దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్, పెద్ది దర్శకుడు బుచ్చిబాబు సానా, జాతిరత్నాలు దర్శకుడు కేవీ అనుదీప్, బేబీ దర్శకుడు సాయి రాజేష్, టక్ జగదీశ్ దర్శకుడు శివ నిర్వాణ, విశ్వంభర దర్శకుడు వశిష్ట తదితరులు ఈ వేడుకకు వచ్చి సందడి చేశారు. ఎన్నో రోజులుగా కలవాలని అనుకుంటున్నాం, హిట్ 3 సినిమా విజయాన్ని మీతో పంచుకోవడం కంటే మంచి సందర్భం మరొకటి ఉండదు. నాకు బాగోలేనప్పుడు అండగా నిలిచిన ఈ వ్యక్తులతో నా సంతోషాన్ని పంచుకోవడం చాలా గొప్పగా ఉంది. మీకు తెలియకపోవచ్చు, కానీ మా తెలుగు చలన చిత్ర పరిశ్రమలోని దర్శకులందరం ఒకరితో ఒకరం టచ్‌లో ఉంటాం, ఒకరినొకరు చూసుకుంటాం, అందరం క్షేమంగా ఉన్నామో లేదో తెలుసుకుంటాం. మేము కలిసి సినిమాలు చేసుకుంటాం, ఇది మా కుటుంబం. అంటూ శైలేష్ రాసుకోచ్చాడు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608